చైర్మన్, ఉమ్మడి పరీక్షల నిర్వహణ సంస్థ మరియు
జిల్లా విద్యాశాఖాధికారి వారి కార్యాలయము
పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు.

## పత్రికా ప్రకటన

జిల్లాలోని అన్ని యాజమాన్యాలలోని పాఠశాలలోని 1 వ తరగతి నుండి 10 వ తరగతి విద్యార్థులకు ది.26-09-2018 వ తేదీ నుండి ది.29-09-2018 వ తేదీ వరకు 2 వ ఫార్మేటివ్ టెస్టు ఈ క్రింది విధముగా నిర్వహించవలెను.

| తేది | విషయము | |
|---|---|---|
| | ఉదయం | మధ్యాహ్నం |
| 26-09-2018 | తెలుగు | లెక్కలు |
| 27-09-2018 | హిందీ | సైన్సు/భౌతికశాస్త్రం |
| 28-09-2018 | ఇంగ్లీష్ | జీవశాస్త్రం |
| 29-09-2018 | సోషల్ | యం.ఎల్. సంస్కృతం / వృతి విద్య |

1 వ తరగతి నుండి 9 వ తరగతి వరకు ఫార్మేటివ్ ప్రశ్నాపత్రములను ఆగస్ట్ మరియు సెప్టెంబర్ సిలబస్ లో పాఠశాల స్థాయిలోనే తయారు చేసుకోవలెను. మరియు 10 వ తరగతికి మాత్రమే Revised Syllabus ప్రకారం ఫార్మేటివ్ ప్రశ్నాపత్రములు జిల్లా ఉమ్మడి పరీక్షల నిర్వహణ సంస్థ ద్వారా సరఫరా చేయబడును. కావున సంబంధిత కీ-సెంటర్లు నుండి ది.24-09-2018 వ తేదీన తీసుకొనవలెను. ప్రశ్నాపత్రములు తగ్గినచో అధీకృత పత్రముతో కార్యదర్శి, జిల్లా ఉమ్మడి పరీక్షల నిర్వహణ సంస్థ, ఏలూరు వారిని సంప్రదించి పొందవచ్చును.

అన్ని యాజమాన్య పాఠశాలలు తప్పనిసరిగా 10 వ తరగతి విద్యార్థులకు ఈ ప్రశ్నాపత్రములతో ఫార్మేటివ్ పరీక్షలు నిర్వహించవలెను మరియు మార్కులను రికార్డు పుస్తకము నందు నమోదు చేయవలెను.

6 వ తరగతి నుండి ~~10 వ~~ 9వ తరగతి వరకు వృత్తి విద్యా కోర్సుల ఫార్మేటివ్ ప్రశ్నాపత్రములను పాఠశాల స్థాయిలోనే తయారు చేసుకోవలెను. సంబంధిత నమూనా ప్రశ్నాపత్రములను మండల విద్యాశాఖాధికార్లు వద్ద నుండి తీసుకొనవలసినదిగా తెలియజేయడమైనది.

పరీక్షలు జరుగు సందర్భాలలో ఉప విద్యాశాఖాధికార్లు, మండల విద్యాశాఖాధికార్లు మరియు డిసిఈబి సభ్యులు తమ పరిధిలో గల అన్ని యజమాన్యల పాఠశాలలను తనిఖీ చేయవలెను.

కావున ఈ విషయమై ఉప విద్యాశాఖాధికార్లు, మండల విద్యాశాఖాధికార్లు మరియు డిసిఈబి సభ్యులు తగు చర్యలు తీసుకొనవలసినదిగా తెలియజేయడమైనది.

సి.వి.రేణుక
15/9/18.
చైర్మన్
ఉమ్మడి పరీక్షల నిర్వహణ సంస్థ
మరియు జిల్లా విద్యాశాఖాధికారి
పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు.

15/9/18